

# SPMVV IN NEWS

Volume 2, Issue 7

July 1st 2025






## శారీరక,మానసిక ఆరోగ్యం కోసం యోగా :ఎస్పీయం వివి విసి ఉమ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శారీరక, మానసిక ఆరోగ్యం కోసం యోగా ఉపయోగ పడుతుందని, కావున ప్రతి ఒక్కరూ జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ అభిప్రాయ పడ్డారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని వర్సిటీ నందు వెయ్యి మంది విద్యార్థులతో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాచురోపతి, పూర్ణ, ఆయుష్ మంత్రిత్వ శాఖల తరఫున వర్సిటీ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమంలో వైస్ ఛాన్సర్ ఉమ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజిని, ఈ జి ఎస్ గోపాలకృష్ణమూర్తితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపకుల పత్తి ఉమ మాట్లాడుతూ..ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం యోగేంద్ర అనే కార్యక్రమాన్ని మే 21 నుంచి జూన్ 27 వరకు నెల రోజులు పాటు ఇచ్చిన షెడ్యూల్ మేరకు జనాభాలోని వివిధ కేటగిరీల వాళ్ళందరినీ కవర్ చేస్తూ వర్శి నందు ప్రతిరోజు ప్రోటోకాల్ ని ఫాలో అవుతూ విద్యార్థులకు టీచింగ్ వాళ్లకు ఒకరోజు,నాన్ టీచింగ్ శానిటేషన్ వర్కర్స్ కు,స్వయం సహాయక సంఘాలు,కమ్యూనిటీస్ ప్రతి ఒక్కరిని కవర్ చేస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్,నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి, అకాడమీ ఆఫ్ గాంధీ అండ్ స్టడీస్ వారు కార్యక్రమంలో పాల్గొన్న వెయ్యి మంది విద్యార్థులకు స్పాన్సర్షిప్ ఇవ్వడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో ఒక భాగంగా చేసుకుంటూ తమ ఆరోగ్యం కోసం యోగా యొక్క ప్రాముఖ్యతను మనం తెలుసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.





